ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
చిత్తూరు
16





బుధవారం, 13 జూలై 2016


# సాంకేతికతోనే వర్సిటీల పురోభివృద్ధి

## ముంబై ఐబిటీ ప్రతినిధి ప్రీతి నాయుడు

యూనివర్సిటీ క్యాంపస్: సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే వర్సిటీలు బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటాయని ముంబై ఐబిటీ ప్రతినిధి ప్రీతి నాయుడు పేర్కొన్నారు. మంగళవారం మహిళా వర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలుంటేనే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. వర్సిటీలో కొత్త సాంకేతిక కోర్సులు ప్రవేశపెడితే, అవసరమైన శిక్షణ, సర్టిఫికెట్ల జారీ వంటి ప్రక్రియ ఆమె ముంబై ఐబిటీ చేపడుతుందన్నారు. వీసీ దుర్గాభవాని మాట్లాడుతూ.. వర్సిటీలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగా విద్యార్థినులకు సాంకేతిక శిక్షణను అందించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. దీనికి ముంబై ఐబిటీ సహకారం అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఉమ, రిజిస్ట్రార్ విజయలక్ష్మి, వర్సిటీ అకడమిక్ అఫైర్స్ అధికారి డీన్ లక్ష్మి, పలు విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రీతి నాయుడుని వర్సిటీ అధికారులు జ్ఞాపికతో సత్కరించారు.



ప్రీతి నాయుడుకి జ్ఞాపిక అందజేస్తున్న అధికారులు

సాక్షి 24|7
చిత్తూరు
బుధవారం 13-7-2016

## విద్యార్థినులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ



ప్రీతినాయుడుతో మహిళావర్సిటీ అధికారులు

యూనివర్సిటీక్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ విద్యార్థినులకు ఐఐటీ బాంబేకు చెందిన శిక్షకురాలు ప్రీతినాయుడు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రీతినాయుడు మాట్లాడుతూ కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీసీ దుర్గాభవానీ, రెక్టార్ ఉమ, రిజిస్ట్రార్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఈనాడు

చిత్తూరు

బుధవారం 13 జులై 2016 20 పేజీలు


# ఆన్‌లైన్ శిక్షణతో ఉపయోగాలు

**మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే:** ఉచిత ఆన్‌లైన్ శిక్షణతో విద్యార్థులకు ఎన్నో ఉపయోగాలున్నాయని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య వి. ఉమ అన్నారు. ముంబయికి చెందిన ఐఐటీ సంస్థ సిబ్బందిచే మహిళా వర్సిటీ సావేరి సమావేశ మందిరంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రెక్టార్ ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య విజయలక్ష్మి మాట్లాడుతూ కార్యక్రమం విద్యార్థినులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. ఆ తర్వాత ఐఐటీ ముంబయి ప్రతినిధి శ్రీటి.నాయుడు మాట్లాడుతూ కంప్యూటర్ కోర్సులతో విద్యార్థులకు ఉపయోగాలున్నాయి. మహిళా వర్సిటీతో ఇంతకుముందే ఐఐటీ ముంబయి ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు ఉచితంగానే ఆన్‌లైన్ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మైక్రోబయాలజీ విభాగాధిపతి, అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య వీవీ లక్ష్మి, మైక్రోబయాలజీ విభాగం ఆచార్యులు, విద్యార్థినులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న మహిళా వర్సిటీ రెక్టార్ ఆచార్య వి.ఉమ

